



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
సోమవారం | 18 ఆగస్టు 2025 | పేజీలు 8










# క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- క్రీడాకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా
- క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తా
- ఒంగోలులో జాతీయ స్థాయి కరాటే పోటీలు అభినందనీయం: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
- మినీ స్టేడియంలో అట్టహాసంగా ఆలిండియా కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ పోటీలు
- హాజరైన టూరిజం ఛైర్మన్ నూకసాని, మారిటైం ఛైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్యేలు బిఎన్, ముత్తుముల అశోక్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు ఒంగోలు నగరం మినీ స్టేడియం నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర కరాటే ఉపాధ్యక్షులు నల్లూరి మోహన్‌రావు అధ్యక్షులు వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జనార్ధన్‌రావు మాట్లాడుతూ మొదటిసారిగా జాతీయస్థాయి కరాటే పోటీలు ఒంగోలు నిర్వహించడం అభినందనీయమని, బాలికలకు ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరమని జాతీయస్థాయి కరాటే పోటీలు మన జిల్లాలో జరగడం గర్వకారణం అని ఈ కరాటే పోటీల్లో క్రీడాకారులను అభినందించారు. ఆల్ ఇండియా హెడ్ కోచ్ కీర్తన్ కొండూరు మాట్లాడుతూ 12 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు 700 మంది పాల్గొన్నారు. మన క్రీడాకారులు కరాటేలో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు అన్నారు. స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ జిల్లా చైర్మన్ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి




మిగతా 6లో

## పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

**రికార్డులు, ఫైల్స్ తనిఖీ, సిబ్బంది పనితీరుపై ఆరా**




మద్దిపాడు, మేజర్‌న్యూస్: పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. ఆదివారం మద్దిపాడు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, మహిళా సహాయక కేంద్రం, రికార్డ్స్, సీడీ ఫైల్స్, తదితర అంశాలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. గ్రేవ్ కేసులలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, తగిన సాక్షాధారాలతో నిందితులకు శిక్షపడే విధంగా చేయాలన్నారు. కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని కనుక దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ యొక్క నిర్వహణ ఉండాలని సూచనలు చేశారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా



మిగతా 6లో

## బాపట్ల కలెక్టర్ విజన్
# అధికారుల సమన్వయం

**బాపట్ల జిల్లాలో పారదర్శక పాలనకు కొత్త పునాది**

**40 ఏళ్ల అనుభవం అధికారుల మద్దతుతో బాపట్ల పాలనలో మార్క్**

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పాలనలో పారదర్శకతకు బలమైన పునాది పడుతోంది. కలెక్టర్ జె.వెంకటమురళి విజన్‌కు అనుగుణంగా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ దేవిశెట్టి మల్లికార్జున సమన్వయంతో పరిపాలన కొత్త దశలోకి అడుగుపెడుతోంది. పాలన అంటే కేవలం ఆదేశాలు, ఫైళ్ల కదలిక కాదని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం, సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం అనే ఆలోచనతో ముందుకు సాగుతూ కలెక్టర్ నేతృత్వంలో ఈ ఇద్దరు కీలక అధికారులు పరిపాలనలో నూతన దిశానిర్దేశం చూపిస్తున్నారు. భూ సేకరణ, రెవెన్యూ కేసులు వంటి క్లిష్ట అంశాల్లో తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల సమస్యలకు ఆలస్యం లేకుండా పరిష్కారం చూపడంలో జాయింట్ కలెక్టర్ గంగాధర్‌గౌడ్ విశేష గుర్తింపు పొందుతుండగా,





మిగతా 6లో

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అర్హత గల దివ్యాంగుల పెన్షన్లను తొలగించవద్దు

కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హత గల దివ్యాంగుల పెన్షన్‌ను ప్రభుత్వం తొలగించవద్దని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని కోరారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పెంక్షన్స్ కోల్పోయిన దివ్యాంగుల సమస్యలను ఆదివారం ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం దివ్యాంగులు పెన్షన్ పొందేందుకు వారి అంగవైకల్య శాతం తక్కువగా ఉందని, అనర్హులుగా ప్రకటిస్తూ వారి పెన్షన్లు తొలగించడం సబబు కాదని అన్నారు. అంగవైకల్యం



ఎక్కువగా ఉన్న దివ్యాంగుల పెన్షన్స్ ప్రభుత్వం తొలగించకుండా అర్హులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం పెన్షన్స్ నిలుపుదల చేసిన దివ్యాంగులు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మళ్లీ వైద్య పరీక్షలు నిర్వహించుకుని, దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారని, కనిగిరి ప్రాంతం నుండి ఇతర ప్రాంతాల్లో ఉన్న ఏరియా వైద్యశాలలకు వెళ్లాలంటే దివ్యాంగులు వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందన్నారు. కనిగిరిలోనే దివ్యాంగులకు వారి అంగవైకల్య శాతాన్ని నిర్ణయించేలా ప్రత్యేక సదరన్ క్యాంపులు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.



## అద్దేపల్లి గ్రామదేవతకు సారె సమర్పించిన ఆర్యవైశ్యులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పవిత్ర శ్రావణమాసం పర్వదినాల సందర్భంగా గ్రామ దేవత ఆడెమ్మ తల్లికి ఆదివారం సారె సమర్పించారు. శ్రావణమాసం నాలుగో ఆదివారం సందర్భంగా గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు మరియు మహిళలు యువత స్థానిక అమ్మవారి చెట్టుకు పూజలు నిర్వహించి అక్కడ నుండి ఊరేగింపుగా అమ్మవారి కోవెలకు వెళ్లి పూలు,పండ్లు,టెంకాయలు,నైవేద్యాలు సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారు.విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు,మద్దుల శివ సాయి,మద్దుల ఓం ప్రకాష్ తదితరుల పర్యవేక్షణలో కార్యక్రమా లు దిగ్విజయంగా నిర్వహించబడ్డాయి.




## యువత ఈత సరదాలకు వెళ్ళవద్దు

రేపల్లె, మేజర్‌న్యూస్: కృష్ణ నది వరద ఉధృతి పెరగటంతో డివిజన్ పరిధిలోని పంట కాలువలకు నీరు విడుదల చేయడం వలన నీటి ప్రవాహం స్థాయికి మించి ఉందని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు హెచ్చరించారు. నది తీర ప్రాంతాలు కాలువలకు, చెరువులకు దగ్గరలో నివసించే ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. చిన్నారులు యువకులు, వృద్ధులు ఈత సరదాల కోసం నీటిలో దిగువద్దని సూచించారు. పశువుల కాపరులు తమ పశువులను కాలంలోనికి దించవద్దన్నారు. నీటి ప్రవాహ ఉధృతి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు రెవెన్యూ అధికారుల సూచనలు పాటించి తమ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నీటి ప్రవాహ ఉధృతి పట్ల ప్రజల అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రతి గ్రామంలో రెవెన్యూ సేవకుల ద్వారా టామ్ టామ్ వేయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం డివిజన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇనస్పెక్టర్ పెదలంక రాంబాబు, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ నౌకర్లు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో యూరియా

రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఇసుకపల్లి, పట్టణంలోని ప్రైవేటు దుకాణాలలో ఆదివారం ఎరువుల నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో 40 టన్నుల డిఏపి 19.8 టన్నుల యూరియా ఉందన్నారు. మార్కెట్ యార్డ్ పరిధిలోని గుంటూరు జిల్లా కోపరేటివ్ సొసైటీలో మరో నలబెట్టానుల డిఏపి నిలువలు ఉన్నట్లు తెలిపారు. కైతేపల్లి సొసైటీ లో 55 టన్నుల యూరియ 60 టన్నుల డిఏపి ఉందన్నారు. మండలం మొత్తం 378 టన్నుల యూరియా, 220 టన్నుల డిఏపి, 320 డిపి కాంప్లెక్స్ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రైతు సోదరులు అవసరం మేరకు మాత్రమే యూరియాను ఉపయోగించాలన్నారు మోతాదుకు మించి ఎరువులు వాడటం మంచిది కాదన్నారు. దుకాణదారులు ఎమ్మార్పీ ధరల కటే అధికంగా యూరియా విక్రయిస్తే చట్టపరమని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా మండల పరిధిలోని రైతులకు త్వరలో ఎరువులను అందజేస్తామని చెప్పారు.

## డాక్టర్ నంబూరుకు ఆత్మీయుల ఘన సత్కారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నీతి అయోగ్ మరియు మనం ఫౌండేషన్ వారు భారత్ సేవా రత్న నేషనల్ అవార్డు-2025 మరియు గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా భట్టిప్రోలు,వెల్లటూరు వాసవి క్లబ్స్ మరియు మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం,యువజన సంఘం ల సంయుక్త ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా భట్టిప్రోలు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షు లు చన్నా వెంకట ఉమామహేశ్వరరావు మాస్టారు అధ్యక్షత వహించారు.విశిష్ట అతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ తమ్మన రమేష్ బాబు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తూనుగుంట్ల శ్రీధర్,జోన్ చైర్మన్ బూర్లె సుబ్బారావు, భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు బూర్లే వెంకట చంద్రశేఖర్,యువజన సంఘ అధ్యక్షులు అచ్యుత నాగ రమేష్,కుబేర వనిత వాసవి క్లబ్ అధ్యక్షులు మద్దుల లక్ష్మీ ప్రియ, వెల్లటూరు వాసవి క్లబ్ అధ్యక్షులు నాగళ్ళ ఆంజ నేయులు, భట్టిప్రోలు పంచాయితీ ఉపసర్పంచ్ బూర్లె రామ ప్రసాదు,వాసవి క్లబ్ జిల్లా 217 ఏ పి ఆర్వో యెందూరి సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ యెందూరి రాఘవేంద్రరావు సభను అలంకరించారు.వక్తలు అందరూ సన్మాన గ్రహీత నాగభూషణరావు సేవలు,స్నేహశీలత, ఉద్యో బాధ్యతలు నెరవేర్చిన తీరు వారు చేసిన కార్యక్రమాలు కొనియాడి ఘనంగా సత్కరిం చారు.హెడ్మాస్టర్ చందులూరి రామకోటేశ్వం రావు సన్మాన గ్రహీత జీవిత విశేషాలు వివరించారు.

## వైభవంగా ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవం




రేపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని బేతపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు శివప్రసాద్ చేతుల మీదుగా పూజాధి కార్యక్రమాలు, హెూమం, జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట, నవగ్రహశాల ప్రతిష్ట తో పాటు పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతపూడి గ్రామంలో ఎంతో విశిష్టత కలిగిన శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం తన చేతులమీద జరగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు దైవచింతన కలిగి ఉండటం ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. శ్రీ చెన్నమల్లేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి వెంకట అప్పలాచార్యులు, టీడీపీ నాయకులు రాఘవ, దేవగిరి రవి మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇమ్మడిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సన్మానం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఒక సామాన్య వ్యక్తి ఎదుగుదలకు ఆర్థికంగా చేయూత అందించి కుటుంబంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ అతనికి చేయూత ఇవ్వటానికి మేమున్నామని రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని అన్నారు. ఈ సందర్భంగా కూచినపూడి గ్రామానికి చెందిన ఇంకొల్లు ఉమామహేశ్వరరావు కి డాక్టరేట్ పొందిన సందర్భంగా కొలసాని రాము, టిడిపి నాయకులు ఎమ్మడిశెట్టి శ్రీనివాసరావు, మరియు సైనికుల అండ్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం కూచినపూడి లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలసాని రాము మాట్లాడుతూ డాక్టరేట్ పొందిన ఉమామహేశ్వరరావు అంకితభావం కలిగిన వ్యక్తి అన్నారు. డాక్టరేట్ పొందిన ఉమామహేశ్వర మాట్లాడు తూ తన కుటుంబంలో అనేక విషాదాలు, ఇబ్బందులు ఎదురైనప్పటికీ వెనుక మేమున్నామంటూ వెన్నంటి ఉన్న కొలసాని రాము, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు తన ఫ్రెండ్స్ సర్కిల్ మరియు గ్రామస్తులు సహకారాన్ని స్మరించుకుంటూ భవిష్యత్తులో పేద కుటుంబాల పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తానని ఉమామహేశ్వరరావు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను పూలదండలు దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించి కేకును కత్తిరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు రూ.5 కోట్ల మేర రైతు రుణాలు పంపిణీ: పిఎసిఎస్ చైర్మన్ రమేష్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను 85 మంది రైతులకు సీ సీ,మరియు వ్యవసాయ రుణాలను పంపిణీ జరుగుతుందని పిఎసిఎస్ చైర్పర్సన్ పరుచూరి రమేష్ ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ 5 కోట్ల31 లక్షల రుణాలకు సంబంధించి చెక్కులను వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రి,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, గుంటూరు జిల్లా జీడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ల చేతుల మీదుగా సోమవారం ఉదయం గం 11 లకు పంపిణీ చేయడం జరుగుతుందని రమేష్ తెలిపారు.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలంలో 5094 వరి పంట సాగు లక్షణంగా ఉందని ఇందుకుగాను ఇ ప్పటికీ 935 హెక్టార్ల వరి నాట్లు పూర్తి అయ్యాయని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 20 మంది ప్రైవేటు డీలర్లు గవర్నమెంట్ సొసైటీలు అయినా కూచినపూడి, అడవులదీవి షాపుల నందు యూరియా 185 మెట్రిక్ టన్నులు డి ఏ పి 80 మే, కాంప్లెక్స్ 320 మే, ఎస్ ఎస్ పి 220మే, ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. మరియు మంగళ, బుధవారాలలో రైతు సేవ కేంద్రాలలో కూడా ఎరువులు అందుబాటులోకి రానున్నట్లు ఆయన చెప్పారు. ఎరువుల షాపుల యజమానులు ఎరువులు అక్రమంగా నిల్వలు ఉంచిన లేక కృత్రిమ కొరత సృష్టించిన ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ దరలకి అమ్మిన 1985 చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతు సోదరులు అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మరియు అర్హత ఉండి అన్నదాత సుఖీభవ నగదు జమ గాని రైతులు ఈనెల 20వ తేదీ లోపు గ్రీవెన్స్ ద్వారా సమీప రైతు సేవా కేంద్రాలలో తెలియజేయాలని ఆయన కోరారు.


## సేవా కార్యక్రమాల్లో మానవతా స్వచ్ఛంద సంస్థను
# జిల్లాలో ప్రథమస్థానంలో ఉంచాలి

పొదిలి,మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీన వర్గాలకు సేవ చేసే కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థను జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచాలని ఏపీఆర్ గ్రూప్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభకు మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీఆర్ గ్రూప్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాలుగు మండలాల్లోని అనాథ పిల్లలు, వృద్ధులకు సహాయం అందించడంలో తాను ముందు ఉంటా నన్నారు. పేదల మట్టి ఖర్చులను అందించే సహా యాన్ని సంవత్సరం పాటు తానే అందిస్తానని హామీ ఇచ్చారు. మానవత స్వచ్ఛంద సంస్థ కార్యాలయా నికి 150 కుర్చీలు కావాలని కోరగా వాటిని అం దించడం జరిగిందన్నారు. అనంతరం మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యాలయ నిర్మాణానికి 10 లక్షల విరాళం ఇచ్చిన ఏపీ ఆర్ గ్రూప్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి, ఓబులక్కపల్లి సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఏపీ ఆర్ గ్రూప్ డైరెక్టర్ ఆవుల సంజీ వరెడ్డిలకు మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాప కులు ఎన్ రామచంద్రారెడ్డి శాలువాలు కప్పి మెమొంటోలు అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మానవత చైర్మన్ ముప్పవ పార్థ సారథి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు,కార్యదర్శి బండి అశోక్, ట్రెజరర్ సోమిశెట్టి చిరంజీవి,నూతన చైర్మెన్ కాటూరి వెంకట నారాయణ బాబు,నూతన అధ్యక్షులు శ్రావణి వెంకటేశ్వర్లు,నూతన కార్యదర్శి షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా కార్యదర్శి కాకునూరి యల్లమందారెడ్డి,జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావు, మహిళా సభ్యులు బెల్లంకొండ విజయలక్ష్మి ,కిరణ్మయి, వరికుటి శిరీషా, సోమిశెట్టి శ్రీదేవి, వినుకొండ శ్యామల, గౌరీ భవానీ గ్రూప్స్ పేర్ల వెంకట శ్రీనివాసరావు, రవ్వ సుబ్బారావు, గోలమారి చెన్నారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి మరియు విరాళాలు అందించిన దాతలు మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ నిర్వహించగా పూజా కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి భక్తులతో కలిపి మేళతాళాలు ప్రదక్షిణలు చేసి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు,ధర్మకర్త కె.చినఆదినారాయణ, మండల ప్రముఖులు మన్నేపల్లి శ్రీనివాసులు, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి కుటుంబ సభ్యులు, దుగ్గిరెడ్డి వెంగళరెడ్డి, యం.రవికుమార్, డి.మోహనరెడ్డి, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రక్షణలో యువత భాగస్వాములు కావాలి

**– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి.వి.కొండారెడ్డి పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఒంగోలు నగరంలోని ఎల్‌బిజి భవన్‌లో జిల్లాస్థాయి క్లాసులు నిర్వహించటం జరిగింది. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.వి పిచ్చయ్య ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ క్లాసుల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి.మాట్లాడుతూ నేటి ప్రజాస్వామ్యం చెడు మార్గాలకి తావిస్తుందని నేటి యువత చెడు మార్గాలలో కాకుండా ప్రజాస్వామ్య రక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నాయని రాష్ట్రంలో పరిశ్రమలో ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత యువకులకు శ్వాసత నిరుద్యోగ సమస్య పరిష్కార మార్గం చూపాలన్నారు. డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో యువత పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, జిల్లా నాయకులు పి. నరేంద్ర, ఎం కొండయ్య, పి కిరణ్.నవీన్ కుమార్, పీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండులో వసతులపై ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం

**కరెంటు, నీటి వసతులు లేక ప్రయాణికుల ఇబ్బందులు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రతినిత్యం వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు ఉపయోగించుకునే మరుగుదొడ్ల ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరమ్మతులు చేపట్టక కరెంటు సరఫరా లేకపోవడంతో నీటివసతి లేక ప్రయా ణికులు, మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 25 రోజులుగా కరెంటు సమస్య రావడంతో మరమ్మతులు చేపట్టక మరు గుదొడ్లు ఉపయోగించుకునేందుకు వీలులేకుండా పోయింది. అంతేకాకుండా బస్సుల గురించి వేచి ఉండే ప్రయాణికులు కరెంట్ కారణంగా ఫ్యాన్లు పనిచేయక పోవడం అదేవిధంగా సాయంత్రం అయ్యేసరికి బస్టాండ్ ఆవరణ అంధకారంలో ఉండ టం పట్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో తెలుగుదేశంకూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో సుమారు 20లక్షల రూపాయలు వెచ్చించి సిమెంట్ కాంక్రీటు, దాతల చేయూతతో కూర్చునేందుకు సిమెంట్ బల్లాలు ఏర్పాటుచేశారు.ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ కరెంటు నీటివసతిపై కనిగిరి ఆర్టీసీ డిపోమేనేజర్ నయానాబేగం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా సమస్యలను పరిష్కరిస్తామని చెప్ప డమే కాని ఫలితం శూన్యం. ఇప్పటికైనా ప్రయా ణీకుల, మహిళల, విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి ఆర్టీసీ అధికారులు సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రపంచ పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలకు దర్శి యువకుడి ఎంపిక



దర్శి, మేజర్‌న్యూస్: ప్రపంచ పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీలకు దర్శి యువకుడు ఎంపిక అయ్యాడు. పారా క్రీడలలో ఒకటైన పారా సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్ కప్ –2025 పోటీలకు ప్రకాశం జిల్లా దర్శి పట్టణానికి చెందిన వేల్పుల విజయ కుమార్ ఎంపికయ్యారు. అక్టోబర్ 8 నుండి 18వ తారీకు వరకు అమెరికాలో జరగబోయే పారా సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్‌కప్ పోటీలలో పాల్గొనను న్నారు. దీనికి సంబంధించి పారా ఒలింపిక్ ఆఫ్ ఇండియా నుండి అధికారిక లేఖ అందినట్లు వేల్పుల విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ పారా సిట్టింగ్ వాలీబాల్ అసోసియేషన్‌కు విజయ్‌కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## కష్టపడేతత్వం విద్యార్థులు అలవర్చుకోవాలి




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఇష్టంగా విద్య నేర్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు, క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరు నాగేశ్వరావు అన్నారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో పాఠశాలలోని విద్యార్థులకు సాంకేతిక విద్యను అభ్యసించేందుకు కంప్యూటర్లు అందజేశారు. సాంకేతిక విద్యాభివృద్ధి కొరకు పాఠశాలలోని విద్యార్థులకు రూ.70వేలు విలువ చేసే రెండు కంప్యూ టర్లను ప్రింటర్, డిస్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు రామాంజనేయులు హెచ్ఎం కొర్రపాటి కళ్యాణి, ఉపాధ్యాయులు ఏవి నారా యణ, షేక్ మస్తాన్ బి, సుభాషిణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో డాక్టర్ లలిత్‌సాగర్



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో జరిగిన వివాహ కార్యక్రమానికి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హాజరయ్యారు. శంకరాపురం గ్రామానికి చెందిన నంబూరి పురుషోత్తం ధనలక్ష్మిల కుమారుడు నంద, సుమ వివాహ కార్యక్రమానికి డాక్టర్ లలిత్ సాగర్ హాజరయ్యారు. నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు డాక్టర్ సాగర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎంపీపీ ఎం.వెంకటరావు, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, గ్రామ సర్పంచ్ కూరపాటి నారాయణస్వామి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కదిరి పార్థసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు చెరుకుపల్లె తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి పద్మ దంపతుల కుమార్తె శ్రావణి కాశీశ్వరరెడ్డి వివాహ వేడుకలు శనివారం స్థానిక ఆర్‌యం యస్ కళ్యాణ మండపంలో జరిగింది. వివాహ వేడుకల్లో కదిరి బాబు రావు విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాం డెంట్ కదిరి పార్థ సారధి పలువురు నాయకులు పాల్గొని వధూవరులు శ్రావణి కాశీశ్వరరెడ్డి దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిపార్థసారథి, మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి,కొండిశెట్టి రమణయ్య,పాలకొల్లు వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, మునగల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్, జయరామిరెడ్డి, ఇంద్ల సత్యం, టి.యల్.నారాయణ, పలువురు స్థానికులు ఉన్నారు.



## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషాలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరింపజేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలమాలలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ అమ్మవారిని ప్రతి ఆదివారం వివిధ రకాల పూలమాలతో అలంకరింప చేశారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన మండల సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి కుటుంబసభ్యులు దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి పద్మ దంపతుల కుమార్తె శ్రావణి కాశీశ్వరరెడ్డి వివాహ వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులు శ్రావణి కాశీశ్వరరెడ్డి దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి చెరుకుపల్లె తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు, ఏయంసి చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు, బండారు వెంకటరామయ్య, రహిమాన్, పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ పూజల్లో ప్రముఖులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెద రాజుపాలెం పంచాయతీ ఎగువపల్లె నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం విగ్రహప్రతిష్ఠ పూజల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాల కళశారాధన మండపంలో ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సీతారామచంద్రస్వామి ప్రతిష్ఠ విగ్రహాలు ఉత్సవ విగ్రహాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు కదిరి పార్థసారధి, దద్దాల నారాయణ, నాయకులను శాలువాలతో సత్కరించి





జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారధి, దద్దాల నారాయణ, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ పందిళ్ళ నాగమణి, మన్నేపల్లి పెద్దన్న, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బి.వెంకటయ్య, యం.గురవయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధి చెయ్యాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. మండలంలోని కొణిజేడు గ్రామంలో ఆదివారం జరిగిన వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా నూతనంగా రామా కామయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామా కామయ్య మొదటినుండి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కామయ్య వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా కామయ్యను అభినందించి శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే పరపతి సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పథకం అమలుపై హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సూచనలు మేరకు, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా స్త్రీ శక్తి పథకం అమలు చేసినందువల్ల, 37వ డివిజన్ లోని ఎన్టీఆర్ పార్క్ వద్ద ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుకి, డివిజన్ ప్రెసిడెంట్ మేడికొండ మోహన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్లోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో మంత్రి స్వామి, సత్య

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన తమ్మినేని హరిబాబు రమాదేవిల కుమార్తె బిందు భార్గవి వివాహ వేడుకల్లో ఆదివారం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని వధువుని ఆశీర్వదించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన గుండపనేని బ్రహ్మయ్య, రమణమ్మ కుమారుడు భరత్ కుమార్ ఆరికట్ల లక్ష్మీనారాయణ వెంకటరత్నం కుమార్తె కావ్య వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు జి.అజిత్ కుమార్, జి.రామ్మూర్తి నాయుడు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతలకు అండగా చంద్రబాబు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాతలక అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబడ్డారని, వ్యవసాయాన్ని వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రైతుకు వందనం-అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి తరలివచ్చిన ప్రతి రైతన్నకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు భరోసా ఇచ్చేలా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపేందుకు దర్శి ర్యాలీకి వచ్చిన అశేష జన వాహినికి డాక్టర్ లక్ష్మి నమస్కారాలు తెలియజేశారు. మీ వ్యవసాయ పనులను సైతం వదులు కొని, మీ ట్రాక్టర్లతో దర్శి పట్టణంలో ర్యాలీకి తరలి వచ్చిన మీ అందరికీ, పేరుపేరునా మరొకసారి హృదయ పూర్వక కృతజ్ఞత లను ఆమె తెలి పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేసిన కూటమి నాయ కులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మన కుటుంబ సభ్యులు, మహిళలు, రైతులు, యువకులు అందరికీ మరొకసారి మనసారా అభినందనలు తెలియ చేస్తున్నానని, మీకు ఎల్లప్పుడూ ఒక సేవకురాలుగా పనిచేస్తూ, మీరు చూపించే ఈ అభిమానానినికి, ఎప్పటికీ రుణ పడి ఉంటానని డాక్టర్ లక్ష్మి హామీ ఇస్తున్నాని అన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

చీరాల, మేజర్‌న్యూస్: విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతువరపు జనార్ధన్ అన్నారు. ఆదివారం చీరాల రోటరీ కామ్యూనిటీ హాలులో రోటరీ క్లబ్ ఎన్ఆర్‌పియం హైస్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ 1992 బ్యాచ్ దోగుపర్తి వెంకట సురేష్ ఆధ్వర్యంలో ఎన్ఆర్‌పియం హైస్కూల్‌లో 2024 - 25లో 10వ తరగతిలో ఫస్ట్ మార్క్ సాధించిన విద్యార్థి కోనాడ సంతోష్ తేజను సన్మానం చేసి, రూ.11,116లు నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివ రావు ఆ విద్యార్థికి రూ.5,116లు బహుకరించారు. విశిష్ఠ అతిథిగా చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు పాల్గొన్నారు. మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి




కొనియాడారు. కార్యక్రమంలో బేతాళ సాల్మన్ రాజు కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, డి.వి.సురేష్, వలివేటి మురళీకృష్ణ, గుర్రం రాఘవరావు, మామిడాల శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్, రోటరీ సభ్యులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహాల గ్రామోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి దేవస్థానం విగ్రహాల ప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం ఉదయం సీతారాముల ప్రతిష్ఠ విగ్రహాలు ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విగ్రహాలకు వివిధ అభిషేకాలు నిర్వహించి అనంతరం ట్రాక్టర్ మీద నెలకొల్పి వేదపండితులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మేళతాళాలు బాణసంచా పేలుళ్ల మధ్య ఉభయదాతలు భక్తుల రామనామస్మరణతో గ్రామంలో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. దేవస్థానం విగ్రహప్రతిష్ఠ పూజల సందర్భంగా గ్రామంలో భక్తజన సందడి నెలకొన్నది.

## సిపిఐ బైక్ ర్యాలీని జయప్రదం చేయండి



కనిగిరి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 28వ మహాసభలు ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో అంగరంగ వైభవంగా జరగనున్న నేపథ్యంలో మహాసభలకు ప్రచారోత్సాహాన్ని పెంపొందించేందుకు కనిగిరిలో సిపిఐ భారీ బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ నెల 18వ తేదీ సోమవారం సాయంత్రం 4 గంటలకు కనిగిరి పట్టణంలోని పార్టీ కార్యాలయమైన దర్శి చెంచయ్య భవన్ నుంచి ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులు, కూడళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల్లో మహాసభల పట్ల అవగాహన కల్పిస్తూ, పార్టీ ఆదర్శాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ ర్యాలీ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి టూ వీలర్లు కలిగిన పార్టీ శ్రేణులు, ఏఐటీయూసీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సయ్యద్ యాసీన్ పిలుపునిచ్చారు.

# విజయవాడలో ఈనెల 30న బిజెపి స్ఫూర్తి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఈ నెల 31 సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. స్థానిక పటేల్ నగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు స్ఫూర్తి కార్యక్రమ లోగో, ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బంగారు బాబు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుంది జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో ఎన్ టి, డి ఎన్ టి సంఘాలు కుల సంఘాలు నాయకులు కుల పెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దని సంచార సమాజం సమస్యలు దీర్ఘకాళిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు, స్ఫూర్తి కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు,పూర్వ అధ్యక్షులు వై. లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శులు కొట్రా వెంకట రామకృష్ణ, కాకర్ల శ్రీవేంకటేశ్వర రావు, పట్టణ అధ్యక్షులు బాలనారాయణ, రూరల్ మండల అధ్యక్షులు నక్కా పేరి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు యం. రమేష్ కుమార్, కొండారెడ్డి అనీల్ కుమార్,జీవీయల్ మోహన్ గౌడ్, మొర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## మొక్కలు పెంచి ప్రకృతిని కాపాడాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలం నాగులపాలెంలోని బధిరుల పాఠశాల పరిసర ప్రాంతాల్లో రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ మొక్కలు పర్యావరణాన్ని కాపాడతాయని, మానవులకు ఎంతో ఉపయోగమని తెలియజేశారు. అనంతరం నాటిన మొక్కలను విద్యార్థులకు దత్తత చేయటం జరిగినది. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, నాగుబడి సుబ్బారావు, కొల్లా సుబ్బారావు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణ మాస పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం భట్టిప్రోలు లో శ్రావణమాసం 24 రోజు ఆదివారం మాటూరు ఉమాశంకర్-ధర్మపత్ని గృహలక్ష్మి దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ మరియు సత్సంగము జరిగినది. శ్రావణ మాసంలో తడి శనగలు ఇస్తే ముత్తైదువులకు లక్ష్మీ అనుగ్రహం కలుగుతుందట అని అరుణ కుమారి చెప్పారు. అంతేకాక గ్రహదోషాలు కూడా తొలుగుతాయని అంటారని,అందుకనే ఏ కార్యక్రమం జరిపిన చిన్న పిల్లలకు ముందుగా శనగలే పంచుతారు. ఈరోజు ఆదివారం సమస్తగ్రహాలకి మూలమైనవాడు సూర్య భగవానుడని తెలిపారు. అభిషేక ప్రియా ఈశ్వర అలంకారప్రియ విష్ణు నమస్కారప్రియ సూర్యనారాయణమూర్తికి ప్రతిరోజు ఒక నమస్కారం చేస్తే చాలా మంచిదనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, మద్దుల నలిని,బూర్లె ధనలక్ష్మి,దరిశి శశికళ, బూరెల సుజాత, సూర్యప్రభ,మానేపల్లి శైలజ కుమారి , మాటూరు జ్యోతిష, తూనుగుంట్ల వాణి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## చల్లా రామయ్య పుట్టినరోజు వేడుకలు



బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాప ట్ల జిల్లా సంచారజాతుల యువత ఆధ్వర్యంలో కేక్ కటింగ్, ప్రజలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నకత్తుల రాజేష్, కత్తుల గోపి, పసుపులేటి సామ్యూల్, దేవర రాఘవ, చల్లా కొండలు పాల్గొన్నారు.

## ఎరువులు అందుబాటులో వ్యవసాయ శాఖ అధికారి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కొల్లూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి వి నరేంద్రబాబు ఆదివారం తెలియజేశారు. కొల్లూరు మండలంలో యూరియా 110 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 150 మెట్రిక్ టన్నులు, పటాస్ 60 మెట్రిక్ టన్నులు ఎస్ ఎస్ పి , 80 మెట్రిక్ తన్నులు, కాంప్లెక్స్ 230 మెట్రిక్ టన్నులు,ఎరువులు నిలువలు ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలియజేశారు ఎరువుల ను పిఏసిఎస్, ప్రైవేటు డీలర్ల , జీడి సిఎంఎస్ సంస్థ ల ద్వారా ద్వారా రైతులకు అందుబాటులో ఉంచామని అయితే ఈనెల20వ తేదీ బుధవారం నుండి రైతు సేవ కేంద్రంలో ద్వారా ఎరువులను అందిస్తామని రైతులకు తెలియజేశారు. రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర ఎరువులు, పురుగుమందులు తీసుకున్నప్పుడు, వ్యాపారస్తుల దగ్గర నుంచి తప్పని సరిగా బిల్లును తీసుకోవాలని ఆయన రైతులను కోరారు .

# ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అవగాహన సదస్సు




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మన రాష్ట్రంలో ఐదు మేజర్ పోర్టు ఉన్నాయని అవి దుగ్గరాజా పట్నం, కృష్ణపట్నం, కాకినాడ, నిజాంపట్నం, రామయపట్నం, వాటిలో వర్కర్స్ ముఖ్య సమస్యలు మౌలిక సదుపాయాలు ఉద్యోగ కల్పనా మరియు ఉపాధి పర్యావరణ పరిరక్షణ కోసం ఈ ఫెడరేషన్ పనిచేస్తుందని ఆల్ ఇండియా పోర్టు ట్రస్టు వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ చైర్మన్ ఖలీఫ్ తుల్లా భాషా అన్నారు. ఆదివారం నిజాంపట్నం హార్బర్ లోనే బిజెపి నాయకుడు పిన్ని సాంబశివరావుకు ఆల్ ఇండియా పోర్ట్ ట్రస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సభ్యులు మరియు భారత జనతా మజ్దూర్ సెల్ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ గా పదవి ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఖలీఫ్ తుల్లా భాషా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మత్స్యకారులకు మరియు వారి యొక్క జీవన ప్రమాణాలు మెరుగు పరచడం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని అర్హులైన వారు ఎక్కువ మంది ఉపయోగించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. అంతేకాక ఈ కూటమి ప్రభుత్వమైన తెలుగుదేశం, జనసేన, బిజెపి, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని పోర్టులకు నేషనల్ హైవేను కలుపుతూ నాలుగు లైన్ల రోడ్ల కోసం ప్రత్యేక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని నిజాంపట్నం హార్బర్ నుండి గుంటూరు హైవే కి కలిపేందుకు రెండు వేల కోట్లు కేటాయించడం విశేషం అన్నారు. కార్యక్రమానికి సభాధ్యక్షులు కొక్కిలిగడ్డ వాసుదేవ వహించగా కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాధపల్లి వెంకటేశ్వరరావు (బాబు), కూచినపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొక్కిలిగడ్డ బిక్షాలు, వలల తయారీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సున్నంపూడి వీర ప్రకాష్ రావు, భూమిజ, నగిడి బిక్షాలు, పల్లవసేన జిల్లా అధ్యక్షులు మోపిదేవి శివ నాగరాజు, మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ చంద్రబాబు, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## వర్షాకాలం రీత్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన నివాసి అయిన బాణాల ఆకాష్ శనివారం ప్రమాదవశాత్తు మురుగు కాలవలో పడి చనిపోయిన కారణంగా, తహసిల్దారు మేకా శ్రీనివాసరావు ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు,కాలువలు వెంబడి పొలం పనుల కు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా వర్షాకాలం కాబట్టి చెరువులు,కాలువలు గండ్లు కట్టే సమయంలో నీటి లోతును అంచనా వేసి మాత్రమే నీటిలోకి దిగాలన్నారు.అదేవిధంగా వర్షం కురిసి రోడ్లపై నిలిచిన నీటి నిలువల యందు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఈదురు గాలులకు తెగిపడిన విద్యుత్ తీగలు గాని,మరే ఇతర ప్రమాద సూచికలు ఉన్నట్లు తెలియ వస్తే తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా తహసిల్దారు తెలియజేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు శాంత లక్ష్మి,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల కన్వీనర్‌గా నర్సింహులు ఎన్నిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిఐటియు 8వ మండల మహాసభలు స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభల్లో గిద్దలూరు మండలం సిఐటియు నూతన కమిటీ కన్వీనర్‌గా బి.నర్సింలు, కో కన్వీనర్‌గా జి.విశ్రాంతమ్మ, ఏ.మున్నా, కమిటీ సభ్యులుగా కుమారి, మేరీ, పి సాయి లక్ష్మి, డి రంగయ్య, ఎం పిచ్చిరెడ్డి, ఎం మురళి, డి రుతమ్మ, ఎన్ లక్ష్మీదేవి, అరుణ, ఎస్‌కే సమీరా, స్వర్ణ, నారాయణ, శ్రీను తదితరులు ఎన్నికయ్యారు. ఈ మహాసభల్లో చేసిన తీర్మానాలు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు, చిరు ఉద్యోగస్తులకు ప్రభుత్వ సంక్షేమ పదకాలు అమలు చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, ఆటో ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని. వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేయాలని. నూతన పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును కొనసాగించాలని మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయ డం జరిగింది. రాబోవు రోజులలో ఈ సమస్యలపై గిద్దలూరు సిఐటియు సమన్వ య కమిటీ పని చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆవులయ్య అన్నారు.

## మండలంలో ఎరువుల కోరత లేదు: ఏవో



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం నందు ప్రస్తుతం ఎటువంటి ఎరువుల కొరత లేదని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ సందర్భంగా వివరాలు తెలియచేస్తూ మండలంలో ప్రస్తుతం 410 టన్నుల వేర్వేరు రకాల ఎరువులను ప్రైవేట్ రిటైలర్స్, సొసైటీలు వద్ద అందుబాటులో వుంచటం జరిగింది అని తెలిపారు. రైతులు ఎరువులను అధిక సంఖ్యలో ముందస్తుగా కొనుగోలు చేయకుండా అవసరం మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని, మండలంలో అన్ని రకాల ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, అవసరం అయితే బుధవారం నుండి రైతు సేవ కేంద్రంలో అందుబాటులో వుంచేలా చూస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియచేశారు.

## కీచక ఉపాధ్యాయుడిపై ఫోక్సో నమోదుకు ఆదేశాలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థినిని వేధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్యపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదుకు ఫిర్యాదు చేయాలని జిల్లా ఉపవిద్యాధికారి చంద్రమౌళీశ్వరరావును జిల్లా విద్యాధికారి కిరణ్ కుమార్ ఆదేశించారు. కిరణ్ కుమార్ ఈ విషయంపై ఈనెల 14వ తేదీనే ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం సింగరాయకొండ మండలంలోని ఊళ్ళ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హజరత్తయ్య వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. అంతకుముందు ఆయన ఇదే మండలంలోని పాకల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన సమయంలో ఒక విద్యార్థినిని వేధిస్తున్నాడని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర బీసీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పి జయరాం ఈ విషయంపై చేసిన ఫిర్యాదు మేరకు హజరత్తయ్యపై విచారణకు జిల్లా విద్యాశాఖ అధికారి త్రిసభ్య కమిటీని నియమించారు. లైంగిక వేధింపులపై హజరత్తయ్యపై వచ్చిన ఆరోపణలు నిజమేనని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వరరావు ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ నిగ్గు తేల్చింది. దీంతో ఈ విషయంపై సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో హజరత్తయ్యపై ఫిర్యాదు చేయాలని ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వరరావుకు జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో హజరత్తయ్యను అధికారులు సస్పెండ్ చేశారని తెలిసింది.

## శ్రీనివాసరావు కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే ఏలూరి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు తండ్రి తిరుమల శెట్టి నరసింహారావు మృతి చెందారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఉప్పుగుండూరులోని వారి నివాసంలో ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు కొమ్మినేని వెంకట్, అఖిల్, తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు వల్లేరు మార్క్, వెంకటేశ్వర్లు, శివయ్య, అద్దూరి వెంకటేశ్వర్లు, రాచూరి కుమార్ తదితరులు ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి శ్రీనివాసరావును ఫోన్లో పరామర్శించి కుటుంబనికి అండగా వుంటామని ధైర్యం చెప్పారు.

## ఏకలవ్య విగ్రహ నిర్మాణానికి కమిటీ ఏర్పాటు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు ఏకలవ్య నగర్‌లో ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ, రాష్ట్ర, జిల్లానాయకులు హజరై విగ్రహం ఏర్పాటు పై చర్చించి పలుసూచనలు చేసారు అనంతరం కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాలపర్తి యానాది, గౌరవాధ్యక్షులుగా డి ఏడుకొండలు, ఉపాదక్షులుగా కుంభా సుబ్బరాయుడు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా మొగిలి ఆంజనేయులు, కార్యదర్శిగా దేవరకొండ నాగశ్రీనును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరకొండ జయమ్మ, ఏస్‌టి ఉద్యోగుల జాతీయనాయకులు దేవరకొండ వెంకటేశ్వర్లు, ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నల్లమోతు మోహనకుమార్, బిఎస్‌పి రాష్ట్ర నాయకులు పేరం సత్యం, ఎస్‌టి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కుంభా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌లు ఢీకొని వృద్ధుడి మృతి

తాళ్లూరు, మేజర్‌న్యూస్:మండలంలోని తూర్పు గంగవరం గ్రామ పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు పోలేరమ్మ గుడి సమీపంలో ఆదివారం ఎదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీ కొన్న సంఘటనలో ఓ వృద్ధుడు మృతి చెందాడు. వివరాల్లోకి శివరామపురం గ్రామానికి చెందిన గోనుగుంట చిన సుబ్బారావు ఉరఫ్ బాబురావు(74) గత ముప్పై ఏళ్ల క్రితం తూర్పు గంగవరం వచ్చి స్థిరపడ్డాడు. అయితే శివరామపురం వద్ద ఉన్న ఆయన పొలాన్ని చూసేందుకు ఆదివారం తన బైక్ పై వెళ్లు సమయంలో ఎదురుగా వస్తున్న యువకుల బైక్ ఢీ కొన్నది. దీంతో నేరుగా రాయిపై పడి మృతి చెందాడు. అయితే ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎఎస్సై మోహన రావు తెలిపారు.


## అభినందనలు తెలిపిన బడేనాయబ్ రసూల్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం మండలంలోని కోవిలంపాడు గ్రామపెద్దలు దొనపాటి లక్ష్మీనారాయణరెడ్డి కుమార్తె వివాహ వేడుకల సందర్భంగా కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రాపూర్,మహారాష్ట్ర) పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మీనారా యణరెడ్డిని బడేనాయబ్ రసూల్, పలువురు అభిమానులు సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయబ్ రసూల్ మాట్లాడుతూ దొనపాటి లక్ష్మీనారాయణ గ్రామపెద్దగా అందరి అభిమానం పొందినవారని కుమార్తె వివాహవేడుకల సందర్భంగా అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో బడేనాయబ్ రసూల్, ఆర్.ఖాశింపీరా, గోను నారాయణరెడ్డి, మునగల శివనారాయణ, ఆర్.కె.వలి, పి.వి.రెడ్డి, టీచర్ నాయబ్, ఖలీల్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# పుస్తక మహోత్సవంలో జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో జరుగు తున్న మూడవ పుస్తక మహోత్సవం మూడవ రోజు ఆదివారం పాఠకులతో కళకళలాడింది. సెలవుదినం కావడంతో తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పుస్తకాల విక్రయశాలల వద్ద మంచి స్పందన లభించింది. ముఖ్యంగా పిల్లల కథల పుస్తకాలు, యాక్టివిటీ పుస్తకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లలు కామిక్స్, యాక్టి విటీ పుస్తకాల కోసం ఆసక్తిగా వెతుకు తుండగా, తల్లిదండ్రులు అట్లాస్, వ్యాస రచన పుస్తకాల వంటి విద్యా సంబంధిత పుస్తకాలను కొనుగోలు చేశారు. జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ బుక్ హౌస్‌ను సందర్శించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆయ నకు యూపిఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయేందుకు తెలుగు సాహిత్యం ఎంతో మేలు చేసిందని, హైదరాబాదులో జరిగే పుస్తక ప్రదర్శన ఆయనకు తెలుగు సాహిత్యాన్ని చేరువ చేసిందన్నారు. ఆప్రోద్బలంతో యూపీఎస్సీలో తెలుగు సాహిత్యం ఐచ్ఛికాంశంగా తీసుకున్నానని అన్నారు. పుస్తకాలే మనిషి కూడ బెట్టుకోగలిగే గొప్ప ఆస్తి అని, ఆయన జీవితంలో పుస్తక ప్రదర్శనల్లో పాల్గోవటం ఒక ఆనవాయితీ అయిపోయిందని, హైదరాబాదు, విజయవాడ పుస్తక ప్రదర్శనలు పెద్ద ఎత్తున జరుగుతాయని, ఒంగోలులో సైతం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు.

# క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత







**మొదటి పేజీ తరువాయి** కరాటే మాస్టర్ నల్లూరి మోహన్‌రావు ఎంతోమంది శిక్షణ ఇచ్చి కరాటేలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేశారని ఆయన్ను అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ కోచ్ కీర్తన్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఎస్ఎన్‌పాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీఐఐసీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, సౌత్ ఇండియా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ కేఎంఎల్ శాస్త్రి, ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి జయప్రకాష్ నారాయణ, సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, స్పోర్ట్స్ కరాటే – అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండవరపు రాఘవ, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుర్ర భాస్కరరావు, ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు పర్యవేక్షణలో జరిగింది. జాతీయస్థాయి 43వ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ – 2015 పోటీలను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి** చేయాలని, డయల్–112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత ముందస్తు చర్యలు తీసుకోవాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, స్టేషన్‌లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ఇంకా కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సిఐ ఎన్.శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్సై బి.శివరామయ్య, సిబ్బంది ఉన్నారు.

## బాపట్ల కలెక్టర్ విజన్.. అధికారుల సమన్వయం

**మొదటి పేజీ తరువాయి** కార్యాలయ వాతావరణాన్ని పూర్తిగా మార్చి పరిపాలనా పనులతో పాటు సిబ్బంది సంక్షేమం, క్రమశిక్షణ, విభాగాల సమన్వయంపై దృష్టి పెట్టి కలెక్టరేట్‌కు కొత్త రూపు ఇచ్చిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మల్లికార్జున తనదైన ముద్ర వేశారు. ఈ ఇద్దరు అధికారుల కృషి, కలెక్టర్ మార్గదర్శకత్వం వల్లనే కలెక్టరేట్ ఇప్పుడు కేవలం ప్రభుత్వ కార్యాలయం కాకుండా ప్రజలకు చేరువైన ప్రతిస్పందన కేంద్రంగా మారింది. వారి కృషికి గుర్తింపుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సత్కారం అందజేయడం మరింత గర్వకారణమైంది. రెవెన్యూ శాఖలో 40 ఏళ్ల అనుభవాన్ని ప్రజలకు, పరిపాలనకు అంకితం చేస్తూ ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న ఈ ఇద్దరు అధికారులు కలెక్టర్ విజన్‌కు బలమైన తోడ్పాటు అందిస్తున్నారు.

## విజ్ఞానధనులుగా సంస్కృతీ పరాయణులుగా ఎదగాలి

### శ్రీగిరి చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులకు శ్రీకారం




ఒంగోలు, మేజర్‌న్యూస్: బాల బాలికలను చిన్నప్పటి నుంచే విజ్ఞాన నిధులుగా సంస్కృతీ పరాయణులుగా సదాచార సంపన్నులుగా భారతీయతకు ప్రతిరూపాలుగా తీర్చిదిద్దాలనే తపనతో చిన్మయ మిషన్ శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంయుక్త నిర్వహణలో నిర్వహణలో బాల బాలికలకు ప్రతి ఆదివారం శిక్షణా తరగతుల నిర్వహణకు శ్రీకారం చుట్టిన డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ఎంతైనా అభినందనీయులని ఒంగోలు చిన్మయా మిషన్ నిర్వాహకులు సత్యాత్మానంద స్వామీజీ పేర్కొన్నారు. ఆదివారం శ్రీగిరి దేవస్థానం గోశాల భవనంలో ఏర్పాటైన బాలవిహార్‌శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్యాత్మా నంద పాల్గొని ప్రసంగించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ చిన్మయ మిషన్ తోడ్పాటుతో బాలబాలికలకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ఆలూరు జై శంకర్ సంచాలకత్వం వహించారు. విద్యార్థులు చక్కటి భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను సాధించేలా తాము కృషి చేస్తామని వెల్లడించారు. శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా భగవద్గీత శ్లోకాలను వల్లె వేయించారు. శ్రీగిరి వేద పండితులు పి. భాను ప్రకాశ శర్మ, శ్రీగిరి దేవస్థానం అర్చకులు తదితరులు నిర్వహణా సహకారం అందించారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు వారికి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

# కూడో పోటీల విజేతలకు ప్రశంసాపత్రాలు అందించిన తాండ్ర

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణం లోని మున్సిపల్ హై స్కూల్ ఆడిటోరి యంలో జరిగిన జిల్లా స్థాయి కూడో ఛాంపియన్ షిప్ ఫైనల్స్ కు ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని విజేతలకు బహుమ తులు ప్రధానం చేశారు.రాష్ట్ర కూడో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆలూరి శశిధర్ సెక్రటరీ రవిబాబ్, ట్రెజరర్ అనురాధ ల ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కూడో ఛాంపియన్ షిప్ ఫైనల్స్ కు అబ్జర్వర్ గా వైజాగ్ నుండి రాష్ట్ర కూడో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రమణ పాల్గొన్నారు. బాపట్ల జిల్లా కూడో అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలా రామ కోటి రెడ్డి, స్టేట్ కూడో వైస్ ప్రెసిడెంట్




ఆడే కిషోర్, జిల్లా కూడో అసోసియేషన్ సెక్రెటరీ తేజ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన కూడో లాంటి క్రీడలలో ఉత్తీర్ణత, ఉత్తమ ప్రదర్శనకు ప్రమాణ పత్రాలు పొందుతున్న విద్యార్ధిని విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి అని తెలియ జేశారు. తాండ్ర చేతుల మీదుగా కూడో రాష్ట్ర అబ్జర్వర్ రమణ, స్టేట్ కూడో వైస్ ప్రెసిడెంట్ ఆడే కిషోర్, జిల్లా కూడో సెక్రటరీ తేజ, బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ రామ కోటి రెడ్డి మొదలగు కూడో శిక్షకులకు సన్మాన సత్కార కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు, శ్రీమతి ఆడే రాఘవా దేవి బాపట్ల, పట్టణ ప్రముఖులు అమ్మేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు పట్టణానికి చెందిన ప్రముఖ ఇంజనీర్ లింగిశెట్టి శ్రీనివాసరావు కుమార్తె పావని సాయిచందుల వివాహ వేడుక ఆదివారం ఒంగోలులోని పి.ఎ.జి కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చందు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రావణి వెంకటేశ్వర్లు, విజయ గౌరీ, జర్నలిస్టు పట్నం తిరుపతయ్య, నిమ్మల శ్రీనివాసులు, తోట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఓణీలు, పంచల వేడుకలో కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్ సోదరుడు ఎన్నారై బాలకృష్ణ కుమార్తె నిత్య సంతోషి ఓణీల వేడుక, కుమారుడు శివ ఆదిత్య పంచల వేడుక ఒంగోలులో జరి గింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్ల మెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, అమెరికన్ పోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చందు శ్రీనివాస్‌లు ఆదివారం వారి నివాస గృహానికి వెళ్లి కలి శారు. ఈ సంధర్భంగా కదిరి బాబురావు, చందు శ్రీనివాస్ లకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

## ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ఉట్టి సంబరాలు





మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం దరిమడుగులోని ఇంది రా ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీకృష్ణాష్టమి వేడు కలు ఘనంగా జరిగాయి. సాంస్కృతిక సోయ గాలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థి విద్యార్థినులు పోటీ పడుతూ ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థునులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగు నీళ్లను, పూలను చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన వాళ్లకు గిఫ్ట్ కూడా ఇచ్చి ఆనందింపజేశారు. ఈ సందర్భంగా విహెచ్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెన్న హనుమారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులకు పండుగలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమము కళాశాల డైరెక్టర్ శంకర్ బాబు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మధుకర్‌జీ జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, పట్టణ బీజేపీ ఉపా ధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటే శ్వర్లు, పీరయ్య, బాదం జయ ప్రకాష్, గర్రె శ్రీధర్, మునగనూరి రామకృష్ణ, పట్టణ ట్రెజర్ నూకల శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ విస్తరణలో ఆయన కృషి అనితర సాధ్యము అందు వలన ఆ భగవ ంతుడు ఆయనకి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని అంతే కాకుండా ఆయన జన్మదినం జరుపుకోవడం చాల సంతోషం అని తెలియచే శారు.





## నూతన వైద్యశాల ప్రారంభం

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డిపాలెం సెంటర్ విజేత విద్యాలయం వద్ద వరలక్ష్మి వైద్య శాలను చెరుకుపల్లి మాజీ ఎం.పి.పి చెన్ను కోటేశ్వరరావు, గుళ్ళపల్లి సర్పంచ్ చెన్ను శివ ప్రారంభించారు. డాక్టర్స్ ఓ.పి రూములను కర్లపాలెం ఎస్.వి. నర్సింగ్ హోం డాక్టర్ ఎం. వెంకట రమణ, గుళ్ళపల్లి శ్రీనివాస, బేబీకేర్ డాక్టర్ కాటూరి. శ్రీనివాసు, మన్నెం సత్యనారాయణ హాస్పి టల్ డాక్టర్ మన్నెం పవన్ ప్రారంభించి మొదటి పేషంట్ లను పరీక్షించారు. అలాగే ల్యాబ్, మెడికల్ స్టోర్ లను సర్పంచ్‌లు మునీర్, శంకర్ రెడ్డి ప్రారంభించారు. కార్య క్రమంలో బంధువులు, మిత్రులు, విజేత విద్యాలయం సిబ్బ ంది, పిల్లలు, తల్లిదండ్రులు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.

## సచివాలయల నూతన భవనం ప్రారంభం

రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామ సచివాలయం అనేది ప్రభుత్వ సేవలను ప్రజలకు దగ్గర చేసే వేదికని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు శివప్రసాద్ అన్నారు. మండలంలోని బేతపూడి గ్రామంలో రూ.40 లక్షల రూపాయల ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ



భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తమ గ్రామంలోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలు పొందవచ్చన్నారు. బిప్రజల సౌకర్యార్థం, పారదర్శకత కోసం ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను బలోపేతం చేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువకులు, వృద్ధులకు ప్రభుత్వ పథకాలు నేరుగా చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామాభివృద్ధికి సచివా లయం కేంద్ర బిందు వుగా మారుతుందని అన్నారు. గ్రామం మరింత అభివృద్ధి చెందేం దుకు ప్రజలు సచివాలయం ద్వారా అం దించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో స్థానిక టీడీపీ నాయకులు పర్చూరు రాఘవ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిరం జీవి, మాజీ ఎంపీటీసీ కుడితిపూడి నరసిం హారావు,బొర్రా వీరభద్రరావు, కారుమూరు ఏసుపాదం, సర్పంచ్ ఆలూరి పద్మ, మోర్ల దేవ రాజు, పరు చూరి గోపాల కృష్ణ, అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు 19న స్క్రీనింగ్ క్యాంపులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకారణాలు ఇచ్చేందుకు ఈ నెల 19న నియోజకవర్గం స్థాయిలో స్క్రీనింగ్ క్యాంపులు గవర్నమెంట్ హై స్కూల్ నందు నిర్వాంచనున్నట్లు ఎంఈఓ ఇందిరా ప్రసాద్ తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలలో గల 6 నుంచి 17 లోపు గల దివ్యాంగ విద్యార్థులు అర్హులు వీరిని వైద్య నిపుణులు పరీక్షంచి వైకల్యాన్ని బట్టి ఉపకారణాలకు సిపార్సు చేస్తారన్నారు. వినికిడి యంత్రం, వీల్ చైర్, సీపీ చైర్, ఐడిటిఎల్ఎం కిట్ అందచేస్తారన్నారు. విద్యార్థులు 3 పాసుపోర్టు సైజు ఫోటోలు, సదరం సర్టిఫికెట్, ఆధార్, యుడిఐడి గుర్తింపు కార్డు తీసుకుని రావాలన్నారు.గుర్తించిన విద్యార్థులకు అలింకో కంపెనీ ద్వారా ఉపకారణాలు ఇస్తారన్నారు. వీటికి సంబంధించి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు వివరాలకు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వి.అంకారావు 9989952292 సంప్రదించలన్నారు.




## అందుబాటులో ఎరువుల వివరాలు

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలో డిఏపి 122 టన్నులు, ఎం ఓ పి 55 టన్నులు, ఎన్ పి కే 260 టన్నులు,ఎస్ఎస్‌పి 100 టన్నులు, యూరియా 310 టన్ను ల ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవ సాయ అధికారి సిహెచ్ సత్యానంద్ తెలిపారు. ఎవరై నా షాప్ డీలర్లు ఎరువులు అధిక రేట్లకు విక్రయించిన, లేవు అని చెప్పిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## నిరుపేదను నిలబెడదాం: పారిశ్రామికవేత్త విక్రమ నారాయణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: పేద, ధనిక మధ్య అసమానతలను తొలగించడమే తన లక్ష్యం అని ప్రముఖ పారిశ్రామికవేత్త, లాయిడ్ సంస్థ అధినేత విక్రమ నారాయణ అన్నారు. ఆదివారం తన స్వగ్రామ ంమైన గోనసపుడి గ్రామంలోని తన స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పి-4 కార్యక్రమంలో భాగంగా తను



మార్గదర్శిగా చేయూతనందిస్తున్న చిన్నగంజాం మండలం గొల్లపాలెం చెందిన15 కుటుంబల్లోని ఉన్నత విద్యకై ఫీజులు చెల్లించిన ఆరుగురు విద్యార్థులతో సహబంతి భోజినం చేశారు. ఈ సందర్భంగా ఎల్లావుల గణేష్, మద్దిన నాగార్జున,కిలారి దివ్య, ఎల్లావల సుధీర్, ఎల్లావుల ప్రభాకర్, గోనె హేమలత, కుటుంబ సభ్యలతో మాట్లాడి సమస్యలు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అండగా వుంటానని అభయహస్తం అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు పొద వీరయ్య, కోండ్రగుంట శ్రీహరి, రాము, వెంకట్రావు, మండల సమాఖ్య అధ్యక్షులు శారదమ్మ, ఏపీఎం సుబ్బారావు పాల్గొన్నారు.

## వైసిపి ఆర్టియుసి విభాగం కార్యదర్శిగా ఏడుకొండలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టియుసి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వేమూరు నియోజకవర్గానికి చెందిన బొల్లి ముంత ఏడుకొండలు నియమితుల య్యారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం ఏడుకొండలు నియామకాన్ని ప్రకటిం చారు, బొల్లిముంత ఏడుకొండలు గతంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గాను,వేమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాను పనిచేశారు.పార్టీ నూతన నియామకాల్లో భాగంగా బొల్లిముంత ఏడుకొండలనకు వేమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు సూచనల మేరకు ఏడుకొండలు ఆర్ టి యు సి రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నారు.ఏడుకొండలకు పదవి రావడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏడుకొండలు తన నియామకాన్ని కృషి చేసిన పార్టీ ఇంచార్జ్ అశోక్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com



# డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేరుపై పురస్కారాలు అభినందనీయం: సినీనటుడు రఘుబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేరు మీద ప్రతి సంవత్సరం చేసినట్లే ఈ సంవత్సరం కూడా నాగభైరవ సాహిత్య పీఠం పురస్కారాలను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రదానం చేసింది. ఈ సభకు డా.నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఆదివారం ఒంగోలు రెడ్ క్రాస్ భవనంలో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీనటులు రఘుబాబు మాట్లాడుతూ నాగభైరవ కోటేశ్వరరావుని తాను చిన్నప్పుడు తాత అని పిలిచే వాడనని అంటూ వారితో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తుచ తప్పకుండా నాగభైరవ కోటేశ్వరరావు పేరిట పురస్కారాలను ప్రదానం చేయడం సముచితంగా ఉందని తెలియజేస్తూ ఈపనిని మనస్ఫూర్తిగా చేస్తున్న ఆదినారాయణను అభినందించారు. మరొక అతిథిగా పాల్గొన్న



ఈదర హరిబాబు మాట్లాడుతూ చరిత్ర ప్రసిద్ధిగాంచిన కోటేశ్వరరావు పేరిట అమూల్యమైన పుస్తకాలకు పురస్కారాలను అందిం చడం ఎంతో బాగుందని పేర్కొన్నారు. తర్వాత కళా మిత్రమండలి అధ్యక్షుడు డా.నూనె అంకమ్మ రావు నాగభైరవ గురించి ప్రసంగిస్తూ సంస్కార వంతమైన కదిలించే కవిత్వాన్ని కళ్ళుము ఒదుంచి ఆయన కవిత్వమే ఊపిరిగా బతికారని, పద్యాన్ని హృద్యంగా, గద్యాన్ని సేద్యంగా సమపాళ్లలో రంగరించి రచనలు చేసిన గొప్ప సాహితీవేత్త నాగభైరవ అని కొనియాడారు. వీరవల్లి సుబ్బారావు సాహిత్యపీఠం చేస్తున్న సాహిత్యసేవను అభినందించారు. కుర్రా ప్రసాద్‌బాబు నాగభైరవతో తన పరిచయాన్ని వివరించారు. డాక్టర్ కందిమళ్ళ సాంబశివ రావు కళా పురస్కార గ్రహీత కె.కె.ఎల్ స్వామి గురించి, డాక్టర్ నూనె అంకమ్మరావు నాగభైరవ ఆత్మీయ పురస్కార గ్రహీత గిరిబాబు గురించి, సాహిత్య పురస్కార గ్రహీతలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గురించి తేళ్ళ అరుణ, కోనేరు కల్పన గురించి డాక్టర్ బీరం సుందరరావు విపులంగా చెప్పారు. పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ పురస్కార ప్రదాతలు గుళ్ళపల్లి సుబ్బారావు, చుండి వెంకన్నరావులు అనువాదం ప్రక్రియలో బహుమతులు పొందిన రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, కోనేరు కల్పనలకు వరుసగా రూ 10,000, 5,000 చొప్పున నగదు బహుమతులతో సన్మానం చేశారు. డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, చుండి బేబీ సుజాతలు కలిసి నాగభైరవ కళా పురస్కారం రూ 10,000 కె.కెఎల్. స్వామికికి, నాగభైరవ ఆత్మీయ పురస్కారం గిరిబాబు పక్షంలో రఘుబాబుకి ప్రదానం చేశారు. సభను డాక్టర్ నూనె అంకమ్మరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.బాలకోటయ్య, వి.ఝాన్సీదుర్గ, బీరం అరుణ, సింహాద్రి జ్యోతిర్మయి, కేయస్వీ ప్రసాద్, పోతినేని వెంకటేశ్వర్లు, బెజవాడ రామారావు, డాక్టర్ నాగభైరవ ఆంజనేయులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొన్నారు.

# యోగాసనాల్లో ప్రకాశం పేరును నిలబెట్టాలి: జేసి గోపాలకృష్ణ





ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యోగాసనాల్లో ప్రకాశం పేరును నిలబెట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగాసనా పోటీలు నగరంలోని ఆంధ్ర కేసరి కాలేజీలో లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ పీఠ్ ఏపి స్టేట్ ప్రెసిడెంట్ బాలుజీ యోగాచార్య గంధవళ్ల పాల్గొని ఈ పోటీల్లో గెలుపొందిన వాళ్లు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఏషియన్ గేమ్స్‌లో కూడా పార్టిసిపేట్ చేసి ఒలంపిక్స్ దాకా వెళ్ళవచ్చుని పేర్కొన్నారు. యోగాన్ని స్పోర్ట్స్‌లో కలిపారని, మూడు శాతం ఉద్యోగ అవకాశాలు రిజర్వేషన్ కూడా కల్పించినట్లుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందేనని చెప్పారు. అలాగే ఈ ప్రోగ్రాంలో హెల్త్ ఆఫీసర్ గంగరాజు నాగేశ్వరరావు, పతంజలి కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి సాధించిన వాళ్లు రేపు 21వ తేదీ తాడేపల్లిగూడెంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి వెళ్తారు అలాగే సెప్టెంబర్ 25న నేషనల్ స్థాయి పోటీలు విజయవాడలో జరుగుతున్నట్టు కార్యక్రమ నిర్వాహకులు సోమా సుబ్బారావు బోయపాటి రవి, ఉపాధ్యక్ష్యులు అడ్వొకేట్ దేవకుమారి, జాయింట్ సెక్రటరీ కెవి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు ఎమ్మెల్యే కొండయ్య బహుమతులు అందజేత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం చల్లారెడ్డి పాలెం బిబి ఎహ్ డిగ్రీ కాలేజీ మైదానం నందు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆదివారం చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరు మాల కొండయ్య పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శరీర దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని సూచిస్తూ, యువతరం క్రీడల్లో రాణించి మన రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, గొల్లప్రోలు కృష్ణ, శేఖర్, బాలచంద్ర, ఉమ్మిటి శంకర్ బాలకృష్ణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ మందిర నూతన విగ్రహా ప్రతిష్ట మహోత్సవం





చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మెయిన్ రోడ్, శివాలయం గుడి ప్రక్కన, ఇసుక వాగు సెంటర్లో ఆదివారం ఉదయం 10:15 గంటల నుండి 11:30గంటలలోపు శ్రీ వైఖానస ఆగమోక్త విదానంగా కార్యక్రమాలను నెల్లూరు జిల్లా, అన్నారెడ్డి పాలెం గ్రామానికి చెందిన డాక్టర్. పరాంకుశం అనంత పద్మనాభ ప్రసాద్‌ఆచార్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ మందిర నూతనవిగ్రహప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవముగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు హాజరై విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన భక్తులకు శ్రీ కృష్ణ మందిర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



## మినీ స్టేడియంలో 43వ జాతీయ కరాటే పోటీలను ప్రారంభించిన ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. ఒంగోలులోని మినీ స్టేడియం వేదికగా సిద్ధార్థ కరాటే –డు అకాడమీ ఆధ్వర్యంలో 43వ జాతీయ స్థాయి కరాటే పోటీలను ఆదివారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని, క్రమశిక్షణ, ధైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 700 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ తరహా పోటీలు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులకు పరస్పర అవగాహనను, స్నేహాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం సాధ్యమవుతుందన్నారు. ప్రకాశం జిల్లా తరఫున కరాటే పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని కనబరిచి, ప్రకాశం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, తాలూకా సీఐ విజయ్ కృష్ణ, ఒంగోలు టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు, కరాటే అసోసియేషన్ నాయకులు నల్లూరి మోహన్ రావు, ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, మండవ మురళీకృష్ణ, మారేళ్ల సుబ్బారావు, మండవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన అనేక మంది కరాటే కోచ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ప్రతిష్ట



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పంగులూరులో చిలుకూరి వంశస్థుల దేవర శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ప్రతిష్ట మహోత్సవము ఆదివారం వైభవంగా జరిగింది. ప్రతిష్ట మహోత్సవ సమయంలో భక్తులు పలికిన గోవింద నామంతో పంగులూరు హోరెత్తింది. తెనాలికి చెందిన ప్రముఖ వేద పండితులు వేముల శ్రీహరి చౌదరి వారి రిత్విక్ బృందం ఏకకాలంలో యంత్రపూజ భద్రకాళి అమ్మవారితో పాటు, శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని వేదమంత్రాలతో శాస్త్రోత్తంగా నిర్వహించారు. స్వామివారి అమ్మవారి విగ్రహాన్ని పలు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పంగులూరు పరిసర గ్రామాలతోపాటు దూర ప్రాంతాల్లో ఉన్న చిలుకూరి వంశస్థులు, వారి బంధుమిత్రులు, భక్తులు వేల సంఖ్యలో ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, మాజీజడ్పిటిసి బాచిన చెంచుప్రసాద్, జెడ్పిటిసి రాయిని ప్రమీల, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, బాచిన చౌదరిబాబు, పలువురు ప్రముఖులు స్వామి వారి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చిలుకూరి వంశస్థులు దంపతులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా హోమాలు యజ్ఞాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన వేలాది మంది భక్తులకు గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్ట సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ అలంకరణతో మిరిమిట్లు కొలిపేలా తీర్చిదిద్దారు. చిలుకూరి వారిదేవర ఆలయనిర్మాణ కమిటీ చిలుకూరి వీరరాఘవయ్య, చిలుకూరి రామాంజనేయులు, కోటయ్య, వీరయ్య, హనుమంతరావు, చైతన్య, హరికృష్ణ పలువురు సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా కార్యక్రమం నిర్వహించారు. వందలాదిమంది చిలుకూరి వంశస్థులు స్వామి వారిని అమ్మవారిని దర్శించి మొక్కలు చెల్లించుకున్నారు.